- మైనర్‌పై రేప్.. బీజేపీ ఎమ్మెల్యేకు 25 ఏండ్ల జైలు
- బీటెక్ 2018 బ్యాచ్‌కు 30 గ్రేస్ మార్కులు
- అడిగింది చాలు.. ఇక చెప్పను: చాట్‌జీపీటీ
- వచ్చేఏడాది అయోధ్యలో మసీదుకు శంకుస్థాపన!
- ఉక్రెయిన్‌లో గ్రనేడ్లతో కౌన్సిలర్ దాడి

..లోపలి పేజీల్లో

మన రాష్ట్రం మన పత్రిక

నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

ఎస్బీఐ వడ్డీరేట్ల పెంపు

10 బేసిస్ పాయింట్ల వరకు పెంచిన సంస్థ

›7

శనివారం SATURDAY 16.12.2023 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+8 Pages: 12+8 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 191 ‖ వెల (Price) రూ.6.50 | చవితి

శనివారం, సూర్యోదయం: 6-38, సూర్యాస్తమయం: 5-44. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం హేమంత రుతువు మార్గశిర మాసం శుక్ల పక్షం తిథి: చవితి రాత్రి 8-00 వరకు. నక్షత్రం: శ్రవణం తెల్లవారుజామున 4-36 వరకు. వర్జ్యం: ఉదయం 10-07 నుంచి ఉదయం 11-36 వరకు. రాహుకాలం: ఉదయం 9-25 నుంచి ఉదయం 10-48 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 6-39 నుంచి ఉదయం 7-23 వరకు. అమృతకాలం: సాయంత్రం 6-59 నుంచి రాత్రి 8-28 వరకు, మూల కార్తె.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

రాఫేల్‌పై మళ్లీ వివాదం

ఫ్రాన్స్ జడ్జీల విచారణకు సహకరించని కేంద్రం!

సమాచారం ఇవ్వకుండా మోదీ సర్కారు అడ్డంకులు

పరిశోధనాత్మక వెబ్‌సైట్ 'మీడియాపార్ట్' కథనం

›12

భద్రతా వైఫల్యంపై పార్లమెంటులో రగడ

అమిత్‌షా ప్రకటనకు విపక్షం పట్టు

ఉభయ సభలు వాయిదా

ఎంపీల సస్పెన్షన్‌పై పార్లమెంటు ఎదుట సభ్యుల నిరసన

చొరబాటు ఘటనలో ప్రధాన నిందితుడికి 7 రోజుల కస్టడీ

›5

మథుర సర్వేపై స్టేకు సుప్రీం నిరాకరణ

షాహీ ఈద్గా మసీదు కమిటీ పిటిషన్ కొట్టివేత

›5

శుక్రవారం అసెంబ్లీలో ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగిస్తున్న రాష్ట్ర గవర్నర్ తమిళిసై. చిత్రంలో మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్

100 రోజుల్లో 6 గ్యారెంటీలు

- ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం
- 6 నెలల్లో మెగా డీఎస్సీతో టీచర్ల నియామకం
- 2 లక్షల రుణమాఫీపై త్వరలో కార్యాచరణ
- శాసనసభ సాక్షిగా ప్రజలకు మాటిస్తున్నాం
- త్వరలో శాఖలవారీగా శ్వేతపత్రాల విడుదల
- ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగం

హైదరాబాద్, డిసెంబర్ 15 (నమస్తే తెలంగాణ): ఏడాదిలోపు రెండు లక్షల ఉద్యోగాల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ స్పష్టం చేశారు. శుక్రవారం అసెంబ్లీలో ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించారు. 'మూడు కోట్ల మేటి ప్రజల గొంతొక్కటి కోరి కొక్కటి. తెలంగాణ వెలసి నిలిచి ఫలించాలె భారతాన' అన్న ప్రజాకవి కాళోజీ నారాయణరావు పలుకులతో గవర్నర్ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. ఇటీవల ఎన్నికల్లో విజయం ›4వ పేజీలో

ప్రసంగమా? మ్యానిఫెస్టోనా?

- గవర్నర్ అసెంబ్లీ ప్రసంగంలో కొత్తదనం లేదు
- కాంగ్రెస్ ఎన్నికల ప్రచారపత్రం చదివినట్టున్నది
- రాబోయే ఐదేండ్లకు రోడ్‌మ్యాప్ ప్రకటించలేదు
- కాంగ్రెస్ ప్రభుత్వం అసత్యాలు చెప్పించింది
- గతంలో ఏం మాట్లాడారో.. ఇప్పుడేం మాట్లాడారో గవర్నర్ సమీక్షించుకోవాలి
- శ్వేతపత్రాలపై సమాధానమిస్తాం: కడియం

›4

లోక్‌సభ ఎన్నికలు ఫిబ్రవరిలోనే?

- మార్చి-ఏప్రిల్ మధ్య పోలింగ్ జరిగే అవకాశం
- ఫిబ్రవరిలో ఓట్-ఆన్-అకౌంట్ బడ్జెట్ యోచన
- అదే నెల 3వ వారంలో ఎన్నికల షెడ్యూల్?
- గడువు కంటే నెలన్నర ముందే లోక్‌సభ ఎలక్షన్లు?
- ఫిబ్రవరిలోనే ఎన్నికలు.. ఏపీ సీఎం జగన్ హింట్

స్పెషల్ టాస్క్ బ్యూరో

హైదరాబాద్, డిసెంబర్ 15 (నమస్తే తెలంగాణ): ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలలో ప్రధాన రాష్ట్రాలను గెలుచుకున్న బీజేపీ అదే ఊపు మీద లోక్‌సభ ఎన్నికలకు వెళ్లాలని యోచిస్తున్నట్టు తెలిసింది. ప్రస్తుత లోక్‌సభ గడువు ముగియడానికి ఒక నెలన్నర రోజుల ముందే కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్టు ఢిల్లీ వర్గాలు పేర్కొన్నాయి. ప్రస్తుత లోక్‌సభ గడువు జూన్ 16 వరకు ఉన్నది. ఆ లోగా షెడ్యూల్ ప్రకారం ఏప్రిల్ – మే నెలల మధ్యలో ఎన్నికలు నిర్వహించాలి. కానీ ఎన్నికల ప్రక్రియను మార్చి – ఏప్రిల్ నెల్లోనే ముగించి మే మొదటి వారంలోనే కొత్త ప్రభుత్వం కొలువుదీరే విధంగా బీజేపీ పెద్దలు పావులు కదుపుతున్నట్టు తెలిసింది. ఈ క్రమంలోనే ఫిబ్రవరి మొదటివారంలోనే పార్లమెంట్‌లో ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టి, అదే నెల 3వ వారంలో ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యేలా ప్రణాళిక రూపొందిస్తున్నారని చెప్తున్నారు. ఆంధ్రప్రదేశ్, అరుణాచల్‌ప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల అసెంబ్లీల గడువు కూడా 2024 జూన్ వరకు ఉన్నది. సార్వత్రిక ఎన్నికలతో పాటే ఈ రాష్ట్రాలకు కూడా ఎన్నికలు జరిపే అవకాశం ఉంది. ఈ అంచనాలతోనే ఆంధ్రప్రదేశ్ సీఎం జగన్మోహన్‌రెడ్డి ముందస్తు ఎన్నికలపై తన క్యాబినెట్ సహచరులకు హింట్ ఇచ్చి ఉంటారని పరిశీలకులు భావిస్తున్నారు. ఇటీవల జరిగిన ›2వ పేజీలో

పంచాయతీ ఎన్నికలపై సందిగ్ధత!

- ఇంకా ఖరారు కాని బీసీ రిజర్వేషన్లు
- ప్రభుత్వానికి నివేదిక ఇవ్వని బీసీ కమిషన్
- బీసీ రిజర్వేషన్‌ను 42 శాతానికి పెంచుతామని ఇప్పటికే కాంగ్రెస్ హామీ
- కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో స్పష్టీకరణ
- అది జరగాలంటే కులగణన తప్పనిసరి
- దానికి కనీసం 4 నెలలు పట్టే అవకాశం

›2

యశోద దవాఖాన నుంచి బయటకు వస్తూ అభిమానులకు అభివాదం చేస్తున్న కేసీఆర్. చిత్రంలో ఎంపీ సంతోష్, వైద్యులు

ఇంటికి చేరుకున్న కేసీఆర్

యశోద దవాఖాన నుంచి డిశ్చార్జి

బంజారాహిల్స్‌లోని నందినగర్‌కు బీఆర్ఎస్ అధినేత

ఇంటివద్ద అభిమానుల కోలాహలం

హైదరాబాద్, డిసెంబర్ 15 (నమస్తే తెలంగాణ): బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ యశోద దవాఖాన నుంచి డిశ్చార్జి అయ్యారు. ఈ నెల 7న ఎర్రవల్లిలోని తన వ్యవసాయ క్షేత్రంలో ప్రమాదవశాత్తు జారిపడటంతో కేసీఆర్ ఎడమ తుంటి భాగంలో ఫ్రాక్చర్ అయిన విషయం తెలిసిందే. దీంతో ఆయనకు సోమాజిగూడలోని యశోద దవాఖాన వైద్యులు తుంటిమార్పిడి శస్త్రచికిత్స చేశారు. వారంపాటు దవాఖానలోనే చికిత్స అందించారు. ఆయన కోలుకున్న నేపథ్యంలో వైద్యులు శుక్రవారం డిశ్చార్జి చేశారు. తనకు చికిత్స అందించిన డాక్టర్లు, నర్సులు సహా యశోద ›2వ పేజీలో

ఆటో యూనియన్ల పోరుబాట

- నేటి నుంచి బీఎంఎస్ వినతిపత్రాల ఉద్యమం
- 19న తెలంగాణ మోటర్ డ్రైవర్స్ రౌండ్‌టేబుల్
- తమ పొట్టకొట్టొద్దంటూ ఆటోకార్మికుల నిరసనలు

›8

మహిళా న్యాయమూర్తికి లైంగిక వేధింపులు

ఆత్మహత్యకు అనుమతించాలంటూ సీజేఐకి లేఖ రాసిన యూపీ జడ్జి

- ఫిర్యాదు చేసినా పట్టించుకోవట్లేదు
- నన్ను పురుగుకన్నా హీనంగా చూస్తున్నారు
- ఆత్మహత్యే శరణ్యమని బాధితురాలి ఆవేదన
- హైకోర్టు నుంచి నివేదిక కోరిన సీజేఐ

›5